
ఆంధ్రజ్యోతి
ఉష్ణోగ్రతలు | గరిష్ఠం : 34.0 | కనిష్ఠం : 26.0
ANDHRAJYOTHY
5
జోగులాంబ గద్వాల జిల్లా వార్తలు
మంగళవారం 13 ఆగస్టు 2024



# నిర్వహణకు నిధుల లేమి



సరళా సాగర్ కట్ట తెగిపోయి వృథాగా పోతున్న నీరు(ఫైల్) ↑

- సాగునీటి ప్రాజెక్టుల వద్ద చేపట్టని అత్యవసర పనులు
- తుంగభద్ర ప్రాజెక్టు క్రస్టు గేటు కొట్టుకపోవడానికి అదే కారణం
- ఉమ్మడి పాలమూరు జిల్లాలోనూ గతంలో నిర్వహణ లేక, నిర్లక్ష్యంతో పలుమార్లు ప్రమాదాలు
- పద్దులు కేటాయిస్తున్నా విడుదల కావడం లేదనే ఆరోపణలు

మహబూబ్‌నగర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిర్వహణ లోపం కారణంగానే రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకకు వరప్రదాయినిగా ఉన్న తుంగభద్ర క్రస్టు గేట్ కొట్టుకుపోయిందని విమర్శలు వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. ఏటా వేసవిలో సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ పనులు చేపట్టాల్సి ఉంటుంది. అందుకోసం బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వాలు పద్దులను కేటాయిస్తాయి. అనేక సంక్షేమ పథకాలు, కొత్త అభివృద్ధి పనులు చేపట్టడం వల్ల ప్రభుత్వ ఖజానా ఖాళీ అయ్యి సాగునీటి ప్రాజెక్టులకు నిర్వహణ పద్దు కింద కేటాయించిన డబ్బులు సరైన సమయంలో విడుదల కావడం లేదనే విమర్శలు వస్తున్నాయి. చిన్నచిన్న లోపాలు ఉంటే సరిదిద్దుకునేందుకు అధికారులు ప్రతిపాదనలు పంపిస్తున్నా.. వాటికీ నిధులు మంజూరు కావడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. తుంగభద్ర ప్రాజెక్టు నిర్వహణ కోసం ఏపీ, కర్ణాటక రాష్ట్రాలు ఏటా డబ్బులు కేటాయించాలి. కానీ గతంలో అక్కడ ఉన్న వైసీపీ ప్రభుత్వం నిర్వహణ కోసం రాష్ట్ర వాటాగా కేటాయించాల్సిన 35 శాతం నిధుల్లో ఒక్క పైసా విదిల్చలేదని విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో క్రస్టుగేట్ల మరమ్మతులు, గ్రీసింగ్, ఆయిలింగ్ వంటి పనులు జరుగలేదు. ఈ కారణంగానే 19వ నెంబర్ గేట్ మూసివేస్తున్న క్రమంలో పుల్లింగ్ చైన్ తెగిపోయి.. గేటు కొట్టుకుపోయింది. ఇప్పుడు ప్రాజెక్టులో దాదాపు 65 టీఎంసీల నీటిని ఖాళీ చేస్తే కానీ డ్యాం గేట్లను మరమ్మతు చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. గతేడాది వర్షాలు సరిగా లేకపోవడంతో తుంగభద్ర పూర్తిగా నిండలేదు. ఈసారి ముందుగానే నిండిందనుకుంటే.. నీరంతా వృథాగా వెళ్లిపోతున్న పరిస్థితి ఉంది. ఒక గేట్ మాత్రమే కొట్టుకుపోవడం, సమయానికి ఎగువ నుంచి వరద ఉధృతి తక్కువగా ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయిందని ప్రాజెక్టు నిపుణులు పేర్కొంటున్నారు. లేకపోతే మంత్రాయలం, కర్నూలుతో పాటు, జోగుళాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్‌కు వరద ప్రమాదం ఉండేది. మరో మూడు నుంచి నాలుగు రోజులపాటు ప్రాజెక్టును ఖాళీ చేసి.. ఆ తర్వాత పూర్తి స్థాయిలో గేటును బిగించనున్నారు. తుంగభద్ర గేటు కొట్టుకుపోయిన నేపథ్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రాజెక్టుల వద్ద జరిగిన ప్రమాదాలపై కథనం..

### కల్వకుర్తికి ఎక్కువ ప్రమాదాలు..

ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎక్కువ చెరువులు ప్రస్తుతం వర్షాధారం కంటే సాగునీటి ప్రాజెక్టుల ద్వారానే నిండుతున్నాయి. ఆయకట్టు కూడా ప్రాజెక్టుల కిందే ఎక్కువగా ఉంది. అయితే ఇక్కడ కూడా నిర్లక్ష్యం లేదా మానవ తప్పిదాల కారణంగా గతంలో ప్రమాదాలు జరిగిన దాఖలాలు ఉన్నాయి. ప్రధానంగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి ఎక్కువసార్లు ప్రమాదాలు జరిగాయని చెప్పొచ్చు. ప్రతీసారి నిర్లక్ష్యం కారణంగా, సరైన సమయంలో దిద్దుబాటు చర్యలు తీసుకోకపోవడం వల్ల వందల కోట్ల రూపాయలు ప్రభుత్వం నష్టపోవాల్సి వచ్చింది. కేఎల్ఐని 2005లో ఎల్లూరు గ్రామ శివారులోని రేగుమాన్‌గడ్డ సమీపంలో ప్రారంభించారు. 2012 సంవత్సరంలో అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రాజెక్టును రైతులకు అందుబాటులోకి తెచ్చారు. ఈ ప్రాజెక్టు నిర్వహణ పనులు పటేల్ కంపెనీ వారు నిర్వహించారు. పనులు కొనసాగుతున్న తరుణంలో 2009 సెప్టెంబరులో వరదల కారణంగా పంప్‌హౌస్‌లోకి నీరు వచ్చింది. పనులు తొలిదశలోనే ఉన్నందున పెద్దగా ఇబ్బందులు కాలేదు. రెండోసారి 2014లో వచ్చిన వరదల కారణంగా పంప్‌హౌస్‌లోకి నీరు చేరింది. అప్పటికే బిగించిన పంపులన్నీ నీటమునిగాయి. మూడోసారి 2020 అక్టోబరు 17వ తేదీన వరద నీరు పంప్‌హౌస్‌లోకి చేరడంతో మోటార్లన్నీ పాడైపోయాయి. మొత్తం ఐదు మోటార్లకు గాను మూడు మాత్రమే పనిచేస్తున్నాయి. రెండు మోటార్లకు ఇంకా మరమ్మతులు కొనసాగుతున్నాయి. మూడోసారి మాత్రం పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు పనుల కోసం బ్లాస్టింగులు జరగడంతో అప్రోచ్ కెనాల్ ద్వారా నీరు లీకై పంపులు మునిగిపోయాయి. మొదటి, రెండోసారి అప్రోచ్ చానల్ వద్ద షట్టర్లు లేకపోవడంతో బ్యాక్ వాటర్ ఒత్తిడి పెరిగి.. పంప్‌హౌస్ లోకి నీరు చేరింది. ఇక్కడ షట్టర్లు పెట్టడంతోపాటు.. రెటెయినింగ్ వాల్ నిర్మించాలని రూ. కోటితో ఒక సారి, రూ. రెండు కోట్లతో మరోసారి, రూ. మూడు కోట్లతో, రూ. ఐదు కోట్లతో ఇలా ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపినా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదనే విమర్శ ఉంది. 2005 నుంచి 2017 వరకు నిర్వహణ పనులు అగ్రిమెంట్ ప్రకారం పటేల్ కంపెనీ చూసుకోగా.. 2017 నుంచి 2021 వరకు అధికారుల ఆదేశానుసారం ఆ కంపెనీయే చూసుకుంది. 2020 అక్టోబరు 17న నీట మునిగిన పంపుల మరమ్మతు, నిర్వహణ బిల్లులు ఈ రోజు వరకు చెల్లించలేదు. ఆ తర్వాత 2022 ఫిబ్రవరిలో మెఘా కంపెనీకి నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. నేటికీ ఆ బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి.

### మరికొన్ని ఘటనలు..

కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో ఎక్కువసార్లు ప్రమాదాలు జరగ్గా.. జూరాల, సరళాసాగర్ వద్ద కూడా పలు ఇబ్బందులు తలెత్తాయి. కేవలం నిర్వహణ లోపం, నిర్లక్ష్యపు జబ్బు వల్ల ఈ సమస్య తలెత్తిందని చెప్పొచ్చు. అధికారులు ప్రతిపాదనలు పంపినా నిధులు మంజూరు కాక చాలా రోజులు ఆలస్యమైంది. ఆసియా ఖండంలోనే సైఫన్ సిస్టం కలిగిన సరళాసాగర్ కట్ట 2020 జనవరి ఒకటిన తెగిపోయింది. కట్ట అర్ధరాత్రి తెగిపోవడం, ఊకచెట్టి వాగు వంతెన లేకపోయినప్పటికీ.. అప్రమత్తం కావడానికి వీలు ఏర్పడటంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ప్రాజెక్టు నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేయడం, నిర్వహణకు నిధులు కేటాయించకపోవడంతో చారిత్రక నేపథ్యం కలిగిన ప్రాజెక్టు బండ్ కొట్టుకుపోయింది. తర్వాత మళ్లీ రూ.5.25 కోట్లు ఖర్చు చేసి కట్టను పునఃనిర్మించారు. నిర్వహణ నిధులు స్వల్ప మొత్తంలో కేటాయించి.. సిబ్బందిని ఏర్పాటు చేస్తే ఈ సమస్య ఉండేది కాదు.

### అధిక ఒత్తిడిని ఎదుర్కొన్న జూరాల



జూరాల ప్రాజెక్టు 2019, 2020 సంవత్సరాల్లో అధిక వరద ఒత్తిడిని ఎదుర్కొంది. సాధారణంగా చివరి గేటును ఎత్తకుండా హోల్డ్ చేస్తారు. తప్పనిసరి పరిస్థితుల్లో దాన్ని తెరుస్తారు. కానీ అప్పటి వరదల కారణంగా చివరి గేటును కూడా తెరవడంతో పక్కనే ఉన్న ప్యారపెట్ వాల్ ధ్వంసమైంది. ఆ తర్వాత రెండేళ్లు వరద తక్కువగా ఉండటంతో పెద్దగా ఇబ్బంది తలెత్తలేదు. అయితే దాన్ని మరమ్మతు చేయడం కోసం అధికారులు నిధులు అడిగినా మంజూరు చేయలేదు. ఇటీవల దాన్ని బాగుచేశారని అధికారులు పేర్కొంటున్నారు. ఒకవేళ ఊహించని విధంగా వరద ఒత్తిడి పెరిగితే బండ్‌కు ప్రమాదం సంభవిస్తుందని గతంలో 'ఆంధ్రజ్యోతి' కూడా హెచ్చరించింది. మొత్తంగా ఏటా ప్రాజెక్టుల నిర్వహణకు కొద్దిపాటి నిధులు కేటాయిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని నిపుణులు పేర్కొంటున్నారు.



నారాయణపేటలోని చేనేత స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను పరిశీలిస్తున్న రాష్ట్ర టెక్స్‌టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్

# చేనేతలో ముందున్న పేట

- రాష్ట్ర హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

నారాయణపేట టౌన్/కోస్గి, ఆగస్టు 12: చేనేత పరిశ్రమలో నారాయణపేట ముందుందని రాష్ట్ర హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రంలో నిర్మిస్తున్న కామన్ ఫెసిలిటీ సెంటర్ భవన నిర్మాణ పనులను కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు నెలల లోపు భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులతో ముఖాముఖి నిర్వహించారు నారాయణపేట చేనేత ఉత్పత్తులు పెరగాలని, అందుకోసం భవన నిర్మాణ పనులు పూర్తిచేసి సేల్స్ ఎంపోరియం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, రతన్‌కుమార్, కాప్రాసచారి పాల్గొన్నారు.

### జిల్లాలో పరిశ్రమలు అభివృద్ధి చెందాలి

నారాయణపేట జిల్లాలో పరిశ్రమలు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని శైలజా రామయ్యర్ అన్నారు. కోస్గి ఉన్ని పారిశ్రామిక సహకార సంఘంలోని మగ్గాలను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికులతో మాట్లాడారు. ఉన్ని తయారు చేశాక ఎక్కడ విక్రయిస్తారని అడిగి తెలుసుకున్నారు. కార్మికులు మాట్లాడుతూ తమ కష్టానికి తగిన గిట్టుబాటు ధర రావడం లేదని తెలిపారు. గతంలో ఉన్న పాత సొసైటీల అప్పులు ఏడీ తహసీల్దార్ ఆధ్వర్యంలో వసూలు చేయాలని, కార్మికులకు పావలా వడ్డీకి రుణాలు అందించాలని ఆమె సూచించారు. కార్మికులకు భూమి ఉంటే షెడ్లు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపాలన్నారు.

# దేశ ఐక్యతకు పాటుపడదాం

- రాజీవ్‌గాంధీ సద్భావన జ్యోతి యాత్రలో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి



యాత్ర జ్యోతిని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నుంచి అందుకుంటున్న ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి

నారాయణపేట/మక్తల్, ఆగస్టు 12: తీవ్ర వాదానికి వ్యతిరేకంగా దేశ ఐక్యతకు పాటుపడుదామని రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్రలో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి పిలుపునిచ్చారు. కర్ణాటక సరిహద్దు మక్తల్ నియోజకవర్గంలో జ్యోతి యాత్రకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సోమవారం స్వాగతం పలికారు. యాత్ర నారాయణపేట జిల్లా కేంద్రానికి చేరుకోగా ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, డీసీసీబీ మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి సింగారం గేట్ దగ్గర యాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి మాట్లాడుతూ దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 80వ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా ఈనెల తొమ్మిది నుంచి 20వ తేదీ వరకు రాజీవ్‌గాంధీ సద్భావన జ్యోతి యాత్ర కొనసాగుతుందన్నారు. అనంతరం జ్యోతితో నారాయణపేట వీధుల గుండా జిలాల్‌పూర్ వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తర్వాత యాత్ర కర్ణాటకలోని గుల్బర్గాకు వెళ్లింది. కార్యక్రమంలో యాత్ర అధ్యక్షుడు దోర్నె, వర్కింగ్ ప్రెసిడెంట్ సుజేంద్ర శెట్టి, కార్యదర్శి అయ్యర్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ అప్ప, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, డీసీసీబీ అధ్యక్షుడు ప్రశాంత్‌రెడ్డి, మునిసిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ పాల్గొన్నారు.

- మక్తల్‌కు చేరుకున్న రాజీవ్‌గాంధీ సద్భావన జ్యోతియాత్రకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, డీసీసీ చైర్మన్ ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో కాంగ్రెస్ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం యాత్ర నారాయణపేటకు వెళ్లింది. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న డీకే అరుణ

# బడ్జెట్ అంకెల గారడీ

- మీడియా సమావేశంలో ఎంపీ డీకే అరుణ

మహబూబ్ నగర్ (క్లాక్‌టవర్), ఆగస్టు 12: కేసీఆర్‌లా అంకెల గారడీ తప్ప తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్‌లో చెప్పుకోదగిన అంశం లేదని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ దేశాభివృద్ధి బడ్జెట్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని, కేంద్ర ప్రభుత్వం కాదని అన్నారు. కేంద్రం ఏం ఇచ్చిందని అప్పుడు కేసీఆర్ ప్రభుత్వం అడిగేదని, ఇప్పుడు అదే నడకలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అబద్ధపు ప్రచారాలు చేస్తుందన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం గ్రామాల అభివృద్ధికి నిధులను మంజూరు చేస్తే, ఆ డబ్బును రాష్ట్ర ప్రభుత్వం తన అకౌంట్లోకి మళ్లిస్తోందన్నారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే కేటాయింపులతో సరిపెట్టకుండా పూర్తి స్థాయిలో రుణమాఫీ, రైతు బంధుతోపాటు ఇతర హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంతవరకు దేనికి ఎంత ఖర్చు చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు కొత్త డిజైన్ ఇచ్చి, జూరాల ప్రాజెక్టు నుంచి నీటిని తరలించాలన్నారు. ఎత్తిపోతల అంటే.. అయ్యేది లేదు, పొయ్యేది లేదని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి ఏం రావాలో వాటిని తెచ్చి తీరుతామన్నారు. గ్రామ, పట్టణ అభివృద్ధికి ఏం కావాలో ప్రతిపాదనలు పంపాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సీఎం విదేశీ పర్యటనతో ఒనగూరేదేమీ లేదన్నారు. హైదరాబాద్- బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి ఆరు లేన్లతో నిర్మించబోతున్నామని, నారాయణపేట, గద్వాల మెడికల్ కళాశాలలకు అనుమతి ఇచ్చామని, అమృత్‌సిటీ పథకం కింద మునిసిపాలిటీల అభివృద్ధికి నిధులిస్తున్నామన్నారు. అంతకు ముందు మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా స్కూటీ యాత్రలో డీకే అరుణ పాల్గొన్నారు. ప్రతీ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మజారెడ్డి, పడాకుల బాలరాజు, జయశ్రీ పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

భూత్పూర్, ఆగస్టు 12 : విద్యుత్ షాక్‌తో ఓ రైతు మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలంలో జరిగింది. ఎస్ఐ చంద్రశేఖర్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మద్దిగట్ల గ్రామానికి చెందిన రైతు మేకల లక్ష్మయ్య(62) ఆదివారం తన వ్యవసాయ బావి వద్ద కరెంటు మోటారును ఆన్ చేయడానికి వెళ్లి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. రాత్రి అయినా తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా ప్రమాదవశాత్తు బోరుమోటారు వద్ద విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. మృతునికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతుని చిన్నకుమారుడు మేకల శివరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

# సూసైడ్ స్పాట్

- రైలు పట్టాలపై నిత్యం మృత్యుకేకలు
- ఏటా పెరుగుతున్న మరణాల సంఖ్య
- ఉమ్మడి జిల్లాలో మూడున్నరేళ్లలో 451 మంది మృతి
- అందులో మూడోవంతు ఆత్మహత్యలే
- రైల్వే పోలీస్ స్టేషన్‌లో సగం సిబ్బంది ఖాళీ




మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్

మహబూబ్‌నగర్, ఆగస్టు 12: ఉమ్మడి పాలమూరు జిల్లాలో రోజూ ఎక్కడో ఒకచోట రైలు పట్టాలపై మృత్యుకేకలు వినిపిస్తున్నాయి. చాలామందికి రైల్వే ట్రాక్ సూసైడ్ స్పాట్‌గా మారుతోంది. తిమ్మాపూర్‌నుంచి కర్నూల్ సరిహద్దు వరకు జిల్లాలో 225 కిలో మీటర్ల మేర ట్రాక్ ఉంది. ఇళ్ల సమీపం నుంచి ట్రాక్ వెళ్తుండటంతో చాలామంది ఆత్మహత్యలకు ఈ పట్టాలను ఎంచుకుంటున్నారు. రైలు ప్రమాద మరణాల్లో కొన్ని ప్రమాదవశాత్తు జరిగినవి అయితే.. చాలావరకు బలవన్మరణాలే.

### రైల్వే స్టాఫ్ అంతంతే

ఉమ్మడి పాలమూరు జిల్లాలో 225 కిలో మీటర్ల మేర రైల్వే లైన్ ఉండగా ఒకే ఒక్క రైల్వే పోలీస్‌స్టేషన్ ఉంది. పాలమూరులో ఉన్న ఆ రైల్వే స్టేషన్‌లో ఒక ఎస్ఐ, ముగ్గురు హెడ్‌కానిస్టేబుల్స్, 20 మంది కానిస్టేబుల్స్ ఉండాల్సి కానీ ప్రస్తుతం 10 కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా షాద్‌నగర్, గద్వాలలో రైల్వే అవుట్‌పోస్టులు ఉన్నాయి. షాద్‌నగర్‌లో ఇద్దరు హెడ్‌కానిస్టేబుల్స్, నలుగురు కానిస్టేబుల్స్ ఉండాల్సి ఉంది. కానీ ఒక హెడ్‌కానిస్టేబుల్ మాత్రమే ఉన్నారు. కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గద్వాలలో హెడ్‌కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉండగా, నలుగురు కానిస్టేబుల్స్ ఉన్నారు. సిబ్బందిని నియమించి నిత్యం ట్రాక్‌పై గస్తీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ప్రమావవశాత్తు చనిపోతున్న మరణాలపైనా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

- పాలమూరులో డ్రైవర్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి నెల రోజుల క్రితం ఇంట్లో కుటుంబ సభ్యులతో చిన్న గొడవ పడ్డాడు. దాంతో ఆవేశానికి లోనై పక్కనే ఉన్న రైల్వేట్రాక్‌పైకి వెళ్లాడు. తండ్రి ఆవేశంగా వెళ్లడం గమనించిన పద్దెనిమిదేళ్ల కూతురు అతని వెంట వెళ్లింది. ట్రాక్‌పైకి వెళ్లిన తండ్రిని కాపాడేక్రమంలో తండ్రితోపాటు కూతురూ రైలు కిందపడి చనిపోవడంతో ఆ కుటుంబం చిన్నాభిన్నమైంది.
- నర్సింగ్ చదువుతున్న ఓ అమ్మాయి ప్రేమలో పడింది. ఆ ప్రేమకు కుటుంబ సభ్యులు అంగీకరించలేదని ఆరు నెలల క్రితం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంది.
- ఓ గిరిజన విద్యార్థి రెండు నెలల క్రితం జరిగిన పోటీ పరీక్షల్లో ఉద్యోగం రాలేదన్న బెంగతో హాల్ టికెట్‌పై సూసైడ్ నోట్ రాశాడు. ఉద్యోగం సాధించలేనందుకు చనిపోతున్నానని, తనను క్షమించాలని రాసి ఆత్మహత్య చేసుకున్నాడు.

### మూడున్నరేళ్లలో..

గడిచిన మూడున్నరేళ్లలో ఉమ్మడి జిల్లాలో రైలుకింద పడి 451 మంది మృతి చెందారు. అందులో ఆత్మహత్యలు చేసుకున్నవారే మూడోవంతు ఉన్నారు. 2021లో 97 మంది చనిపోగా అందులో 85 మంది పురుషులు, 12 మంది మహిళలు ఉన్నారు. వారిలో 26 మంది ప్రమాదవశాత్తు చనిపోగా, 67 మంది ఆత్మహత్య చేసుకున్నారు. ఇద్దరు సహజ మరణానికి గురయ్యారు. 2022లో 137 మంది చనిపోగా, అందులో 127 మంది పురుషులు, 10 మంది మహిళలున్నారు. వారిలో 53 మంది ప్రమాదవశాత్తు చనిపోగా, 79 మంది ఆత్మహత్య చేసుకున్నారు. 2023లో 144 మంది చనిపోగా.. అందులో 64 మంది ప్రమాదవశాత్తు చనిపోయారు. 76 మంది ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఏడాది జూలై వరకు 97 మంది చనిపోగా, అందులో 73 మంది పురుషులు, 24 మంది మహిళలున్నారు.

### 20-35 వయస్సు వాళ్లే అధికం

రైలుకింద పడి ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో 20-35 ఏళ్ల వయస్సు కలిగిన వారే మూడోవంతు ఉన్నారు. అందులోనూ పురుషులే 80 శాతం ఉండటం గమనార్హం. ఏటా ఈ ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2021లో 97 మంది సూసైడ్ చేసుకుంటే.. 2023లో 144 మంది చనిపోవడం గమనార్హం. రైలు పట్టాలు దాటుతూ, రైలు నుంచి జారి కిందపడి ప్రమాదవశాత్తు చనిపోయిన వారి సంఖ్య 20 నుంచి 25 మంది మాతమే ఉన్నారు. క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకుంటున్న వారే ఎక్కువగా ఉంటున్నారు. ప్రేమ విఫలమై కొందరు, కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, విద్యాపరమైన సమస్యలతో మరికొందరు చనిపోతున్నారు. జిల్లాలోని జడ్చర్ల, బాలనగర్, దివిటిపల్లి-మహబూబ్‌నగర్, పాలిటెక్నిక్ కళాశాల, బోయపల్లి, మన్నెంకొండ, కౌకుంట్ల, గద్వాల, మక్తల్ పరిసరాల్లో ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.



SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032. నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,కొరం ట్యా పార్క్,జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలంపాటను మేము తేది. 23.08.2024 నాడు వేలం వేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యల ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

| Loan A/C No | Customer Name | Loan A/C No | Customer Name |
|---|---|---|---|
| TSHDNPJ2402070001 | K GANESH | JADRLPJ2402190005 | Mohd Khader Ali |
| TSHDNPJ2402100001 | BAVANDLA SRIKANTHN | MHBNRIP2305190001 | GOLLA VENKATRAMULU |
| TSHDNPJ2402150001 | GODHALA SRINIVAS REDDY | GIEJAPJ2311200007 | BOYA RAMAKRISHNA |
| GIEJAPJ2311020006 | JARJI HARIJANA | WANAPPJ2402220015 | LAVJIDYA THIRUPATHI |
| GNKRLPJ2402030003 | RAMUDU YEDURAPALLY | GIEJAPJ2402230002 | BEECHUPLLI |
| WANAPPJ2402050008 | ERAGALLA SURESH | WANAPPJ2402230004 | NAGARAJU |
| MHBNRPJ2402060005 | SRINU | GADWLPJ2402230001 | AREPOGU YAKOB |
| MHBNRPJ2402060004 | SRINU | GIEJAPJ2402240002 | THIMMOTHI |
| GNKRLPJ2402080002 | RADHAKRISHNA MYATHARI | GIEJAPJ2311270015 | SUTRAY RAMESH |
| WANAPPJ2402080009 | SHIMAIAH G | MHBNRPJ2402270004 | B VENKATESH |
| GNKRLPJ2402090004 | SUBBAIAH JERUPATI | NARAPPJ2402280005 | SRINIVAS GODUGU |
| MHBNRPJ2402100004 | MENDE VENKATESH | GIEJAPJ2311290007 | UPENDRA KUMMARI |
| GADWLPJ2402120005 | ESHWARAMMA G | GADWLPJ2402290006 | JANAKI |
| MHBNRPJ2402130007 | B NARSHIMHA | NARAPPJ2402290002 | DEVENDRAMMA |
| GIEJAPJ2311140005 | BOYA HUSENI | GIEJAPJ2403010002 | KUMMARI RAGHU |
| GIEJAPJ2402170002 | NAGARAJU | | |

క్రింద ఉదహరించిన చిరునామా వద్ద వేలం వేయడం జరుగుతుంది.శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి.నం.19-20, కోట కాంప్లెక్స్...
తేది: 13.08.2024
ప్రదేశం:మహబూబ్‌నగర్
సం/- అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...
ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.
మహబూబ్‌నగర్ : 9985411175, 9985403259
నాగర్‌కర్నూల్ : 9985410905
కల్వకుర్తి : 9985403252
వనపర్తి : 9985403242
గద్వాల : 9985403238
నారాయణపేట : 9985411463
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9985411365

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

మా చిత్రంలో నటించే అవకాశం
★ శ్రీ వెంకట లక్ష్మీనరసింహ ప్రొడక్షన్స్‌లో ... సెప్టెంబర్ 19న ... షూటింగ్ ప్రారంభం. అన్ని వయసుల కొత్త వారికి యాక్టింగ్ ఫ్రీగా నేర్పిస్తున్నాం. మా సినిమాలో అవకాశం ఇస్తున్నాం. ... నెం.7981403355కు పంపండి. ఫిలింనగర్ Hyd. నరసింహారెడ్డి డైరెక్టర్. AJH-002570

ANDHRA JYOTHI CLASSIFIEDS
ప్రతి 4లైన్లకు 200/- రూ॥
3+1 Scheme
ప్రతి అదనపు లైను 45/- రూ॥
9985411175
9550413644
ఆంధ్రజ్యోతి

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

## గ్యాస్ ఏజెన్సీ గోదాములో సిలిండర్లు చోరీ

జడ్చర్ల, ఆగస్టు 12 : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మునిసిపాలిటీలోని బురెడ్డిపల్లి సమీపంలో ఉన్న ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ గోదాములో 51 సిలిండర్లు చోరీకి గురయ్యాయి. జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. బురెడ్డిపల్లి నుంచి మల్లెబోయిన్‌పల్లికి వెళ్లే దారిలో గ్యాస్ ఏజెన్సీ సిలిండర్ గోదాముకు శనివారం తాళం వేసిన నిర్వాహకులు సోమవారం ఉదయం గోదాముకు రాగా చోరీ జరిగినట్లు గుర్తించారు. ఐదు కిలోలు, 9.5 కిలోలలకు సంబంధించిన 51 సిలిండర్‌లు చోరీ అయ్యాయని నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్లు వివరించారు.

## ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

జడ్చర్ల, ఆగస్టు 12 : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మునిసిపాలిటీలోని కావేరమ్మపేటలో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు హైదరాబాద్‌లో బీబీఏ విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థి ఆదివారం కావేరమ్మపేటలోని ఇంటికి వచ్చాడు. సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా, ఆత్మహత్యకు పాల్పడడానికి కారణాలు తెలియవని స్థానికులు పేర్కొన్నారు. ఈ సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని జడ్చర్ల పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రాజాపూర్, ఆగస్టు 12: జాతీయ రహదారి 44పై ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడడంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై కే.రవి తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల మాసయ్య (51) తన వ్యక్తిగత పనుల నిమిత్తం రాయపల్లి గ్రామానికి వచ్చి తిరుగు ప్రయాణంలో గొల్లపల్లికి వెళ్తుండగా పోల్లేపల్లి సెజ్ ముందు ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డుపై పడడంతో రక్త గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించారు. మృతుడి భార్య ఎడ్ల లక్ష్మమ్మ సోమవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# అత్యాచారాలతో దేశం అట్టుడుకుతోంది

### - సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచుడ్‌కు లేఖలు

మహబూబ్‌నగర్ టౌన్, ఆగస్టు 12: మహిళలపై అత్యాచారాలతో దేశం అట్టుడుకుతోందని వెంటనే సుమోటోగా స్వీకరించి చర్యలు చేపట్టాలని చైతన్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి, కార్యదర్శి శ్రీదేవి, మమత సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచుడ్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం మహబూబ్‌నగర్ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖలు రాసి విద్యార్థులతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదునెల పసిపాప నుంచి 60 ఏళ్ల మహిళలపై నిత్యం ఎక్కడో చోట అత్యాచారాలు జరుగుతున్నాయమని, ఇటీవలే ఒక జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం హేయమైందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు సెల్ ఫోన్‌లో పోర్న్ వీడియో ప్రభావంతో అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతు న్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలపై చిన్న చూపు తొలగించే ప్రయత్నాలు చేయకుండా మద్యం, డ్రగ్స్, అశ్లీల చిత్రాలు, పోర్న్ చిత్రాలు వెబ్‌సైట్‌లో విచ్చలవిడిగా అందుబాటులో ఉంటున్నాయని, వాటి



లేఖలు రాస్తున్న విద్యార్థినులు

ప్రభావం నేటి సమాజంలో మహిళలు, చిన్నా రుల జీవితాల రక్షణ లేకుండా చిదిమిపోతున్నాయని వారు విచారం వ్యక్తం చేశారు. వెంటనే చీఫ్ జస్టిస్ కలుగజేసుకొని వెబ్‌సైట్‌ల్లో నీలి చిత్రాలు, అశ్లీల దృశ్యాలు, డ్రగ్స్ మత్తు పదార్థాలపై నిషేధం విధిస్తూ కఠిన చర్యలు చేపట్టాలని వారు లేఖలో విజ్ఞప్తి చేశారు.


Fun Bath Starts from AUG 15th
సాయంత్రం నుండి షోస్ విడుదల





దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి | రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

| | | | |
|---|---|---|---|
| ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ | PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ | ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| PRASADS ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్ |
| AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | ASIAN ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి |
| INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | PVR ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి | Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ |
| INOX ఎం.పి మాల్ - కాచిగూడ | PVR అట్రియమ్ - గచ్చిబౌలి | Cinepolis సుధా - శాలిబండ | ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం |
| INOX జిఎస్ఎమ్ - మదీనగూడ | PVR ఎస్ఐ నోమ - మల్లాపూర్ | Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ |
| INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ | మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | TIVOLI టివోలి - సికింద్రాబాద్ | ASIAN షా షహెన్‌షా - చింతల్ |
| INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | మిరజ్ సినిమాస్ - బాలానగర్ | MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి |
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | మిరజ్ సినిమాస్ - చందానగర్ | ASIAN సినీ ప్లానెట్ - కొంపల్లి | INIARA వెంకటరమణపద్మావతి - కాచిగూడ |
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | సినీటౌన్ - మియాపూర్ | ASIAN ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | MAX మూవీమ్యాక్స్ - మౌలాలి |
| PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | ASIAN ఏషియన్ రాధిక - కాప్రా | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల |
| PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | MOVIETIME మూవీటైమ్ - అమీర్‌పేట | ASIAN ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మరియు మీ అభిమాన థియేటర్లలో |
| PVR గలేరియా - పంజాగుట్ట | MOVIETIME ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | GEETHA FILM DISTRIBUTERS | |

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...
ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల
Paid Premier Shows on 14/8/2024 at 7.05pm (Booking Open Shortly)




సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | MYTHRI జగదాంబ 70ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్

| | | | | | |
|---|---|---|---|---|---|
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి | INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | మిరజ్ సినిమాస్ - చందానగర్ | టివోలి - సికింద్రాబాద్ |
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | PVR అట్రియమ్ - గచ్చిబౌలి | INOX ఎం.పి మాల్ - కాచిగూడ | సినీ ప్లానెట్ - కొంపల్లి | సినీటౌన్ - మియాపూర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | PVR ఎస్ఐ నోమ - మల్లాపూర్ | INOX జిఎస్ఎమ్ - మదీనగూడ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ | ఏషియన్ రాధిక - కాప్రా | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | షా షహెన్‌షా - చింతల్ |
| PVR గలేరియా - పంజాగుట్ట | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | మంత్రామాల్ - అత్తాపూర్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | జె.పి.సినిమాస్ - చందానగర్ |
| PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | సుధా - శాలిబండ | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | స్కైమాల్ - సనత్‌నగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల |
| PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | మిరజ్ సినిమాస్ - బాలానగర్ | MYTHRI MOVIE DISTRIBUTORS LLP | |

SUPER HIT నేడే చూడండి




సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

| | | | |
|---|---|---|---|
| రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | రామకృష్ణ 70 ఎ/సి - ఆబిడ్స్ | SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ | సంపూర్ణ 70 - వనస్థలిపురం |
| జగదాంబ - ఘట్‌కేసర్ | తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | SVC ఈశ్వర్ - అత్తాపూర్ | భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల |
| ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ | సెన్సేషన్‌సన్‌షైన్ - ఖైరతాబాద్ | SVC శివశక్తి 70 - కాప్రా | సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం |
| వెంకటరమణపద్మావతి - కాచిగూడ | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | స్వప్న 35 ఎ/సి - కాటెదాన్ | సర్దార్ 70 ఎ/సి - అల్వాల్ |
| | | | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట |

| | | | | | |
|---|---|---|---|---|---|
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి | INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | మిరజ్ సినిమాస్ - చందానగర్ | టివోలి - సికింద్రాబాద్ |
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | PVR అట్రియమ్ - గచ్చిబౌలి | INOX ఎం.పి మాల్ - కాచిగూడ | సినీ ప్లానెట్ - కొంపల్లి | సినీటౌన్ - మియాపూర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | PVR ఎస్ఐ నోమ - మల్లాపూర్ | INOX జిఎస్ఎమ్ - మదీనగూడ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ | ఏషియన్ రాధిక - కాప్రా | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | షా షహెన్‌షా - చింతల్ |
| PVR గలేరియా - పంజాగుట్ట | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | మంత్రామాల్ - అత్తాపూర్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | జె.పి.సినిమాస్ - చందానగర్ |
| PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | సుధా - శాలిబండ | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | స్కైమాల్ - సనత్‌నగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల |
| PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | మిరజ్ సినిమాస్ - బాలానగర్ | MYTHRI MOVIE DISTRIBUTORS LLP | |

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...
ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

PRASADS ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | AMB ఎ.ఎం.బి - గచ్చిబౌలి | ASIAN CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

| | | | | | |
|---|---|---|---|---|---|
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి | మంజీరామాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | సినీటౌన్ - మియాపూర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | PVR అట్రియమ్ - గచ్చిబౌలి | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | ఏషియన్ రాధిక - కాప్రా | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | PVR ఎస్ఐ నోమ - మల్లాపూర్ | మంత్రామాల్ - అత్తాపూర్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | షా షహెన్‌షా - చింతల్ |
| PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | సుధా - శాలిబండ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | మూవీటైమ్ - అమీర్‌పేట | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| PVR గలేరియా - పంజాగుట్ట | INOX ఎం.పి మాల్ - కాచిగూడ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | జె.పి.సినిమాస్ - చందానగర్ |
| PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | INOX జిఎస్ఎమ్ - మదీనగూడ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | మిరజ్ సినిమాస్ - బాలానగర్ | స్కైమాల్ - సనత్‌నగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల |
| PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | మిరజ్ సినిమాస్ - చందానగర్ | టివోలి - సికింద్రాబాద్ | మరియు |
| PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | | | మీ అభిమాన థియేటర్లలో |

SUPER HIT నేడే చూడండి




సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | అంజలి 70 - సికింద్రాబాద్ | వెంకటరమణపద్మావతి - కాచిగూడ | రామకృష్ణ 70 ఎ/సి - ఆబిడ్స్ | స్వప్న 35 ఎ/సి - కాటెదాన్

| | | | | | |
|---|---|---|---|---|---|
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి | INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | మిరజ్ సినిమాస్ - చందానగర్ | టివోలి - సికింద్రాబాద్ |
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | PVR అట్రియమ్ - గచ్చిబౌలి | INOX ఎం.పి మాల్ - కాచిగూడ | సినీ ప్లానెట్ - కొంపల్లి | సినీటౌన్ - మియాపూర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | PVR ఎస్ఐ నోమ - మల్లాపూర్ | INOX జిఎస్ఎమ్ - మదీనగూడ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ | ఏషియన్ రాధిక - కాప్రా | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | షా షహెన్‌షా - చింతల్ |
| PVR గలేరియా - పంజాగుట్ట | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | మంత్రామాల్ - అత్తాపూర్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | జె.పి.సినిమాస్ - చందానగర్ |
| PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | సుధా - శాలిబండ | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | స్కైమాల్ - సనత్‌నగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల |
| PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | మిరజ్ సినిమాస్ - బాలానగర్ | MYTHRI MOVIE DISTRIBUTORS LLP | |

విజయవంతమైన 3వ వారం




శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

| | | |
|---|---|---|
| మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,6.00 | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30 |
| అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 2.00,9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 |

| | |
|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.45,5.55 | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00,10.55 |
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.50,7.40 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.40,10.50 |
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.20pm | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.35,10.20 |
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.35pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 4.05,10.40 |
| PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.05,4.40,11.00 | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 5.15,10.35 |
| PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10,7.50 | ఏషియన్ రాధిక - కాప్రా 1.25,10.45 |
| PVR గలేరియా - పంజాగుట్ట 11.00pm | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 7.15pm |
| PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.40pm | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.15,7.45 |
| PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 3.20pm | మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.45pm |
| PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 11.00pm | మిరజ్ సినిమాస్ - బాలానగర్ 4.00pm |
| PVR ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి 10.05,7.50 | మిరజ్ సినిమాస్ - చందానగర్ 9.40pm |
| PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.25pm | లక్ష్మీనరసింహ - మియాపూర్ 4.45pm |
| INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 7.45pm | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.50pm |
| INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.05,6.55 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45pm |
| INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.55,6.45 | మూవీటైమ్ - అమీర్‌పేట 2.00,7.30 |
| INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 5.10pm | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 11.30,7.15 |
| INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.40,10.50 | స్కైమాల్ - సనత్‌నగర్ 4.30pm |
| మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.45pm | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.30,7.30 |
| సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.10,4.50 | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 9.45pm |
| మంత్రామాల్ - అత్తాపూర్ 1.35pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.15,4.10,7.15 |

GLOBAL CINEMAS RELEASE

UNANIMOUS EPIC BLOCKBUSTER
విజయవంతమైన 7వ వారం
తగ్గించబడిన ధరలతో కల్కి చిత్రాన్ని చూసి ఆనందించండి
సింగిల్ స్క్రీన్: 90/-,70/-, 50/-, టికెట్ రేట్స్: మల్టీప్లెక్స్: 110/-, 150/-,
AMB ఎ.ఎం.బి. 150/-, ఏషియన్ సత్యం - 150/-.




సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.30,10.00

| | |
|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.40,5.20,10.30 | INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.00pm |
| AMB ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.15,1.10,7.30,10.25 | INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 9.50pm |
| అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.35,7.20 | INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 7.05pm |
| ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 12.45,7.15 | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 7.05pm |
| సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15,4.15,7.15 | PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.15pm |
| సినీ ప్లానెట్ - కొంపల్లి 1.20,7.10 | PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.20pm |
| సినీస్క్వేర్ - ఉప్పల్ 1.50,7.10 | మిరజ్ సినిమాస్ - బాలానగర్ 4.00pm |
| ఏషియన్ రాధిక - కాప్రా 4.10,7.15,10.35 | మిరజ్ సినిమాస్ - చందానగర్ 4.20pm |
| ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.05,10.15 | సినీటౌన్ - మియాపూర్ 1.00pm |
| ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.10,10.40 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.00pm |
| శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 7.05pm |
| షా షహెన్‌షా - చింతల్ 9.45pm | మూవీటైమ్ - అమీర్‌పేట 3.45,7.15 |
| లక్ష్మీకళ - మూసాపేట్ 9.40pm | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30am |
| జె.పి.సినిమాస్ - చందానగర్ 4.15,10.15 | స్కైమాల్ - సనత్‌నగర్ 10.30am |
| జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.45pm | టివోలి - సికింద్రాబాద్ 1.10,7.30 |
| | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 7.00,10.30 |
| | మూవీమ్యాక్స్ - మౌలాలి 3.00,9.00 |

GLOBAL CINEMAS RELEASE

## శిథిలావస్థలోని కళాశాల భవనాలను తొలగించాలి

**- కొల్లాపూర్ రాణి ఇందిరాదేవి కళాశాల ముందు విద్యార్థుల ఆందోళన**



కొల్లాపూర్‌లో రాణిఇందిరాదేవి జూనియర్ కళాశాల ముందు ఆందోళన చేస్తున్న విద్యార్థులు

కొల్లాపూర్, ఆగస్టు 12 : కొల్లాపూర్ పట్టణంలోని రాణి ఇందిరాదేవి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరిందని వెంటనే భవనాన్ని తొలగించి నూతన భవనం నిర్మించాలని బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి బి.దాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కళాశాల విద్యార్థులతో కలిసి కళాశాల ముందు ఆందోళన చేశారు. ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు కనీస మౌలిక వసతులు లేవని, భవనాలు శిథిలావస్థకు చేరాయని , ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విద్యార్థులు విద్యనభ్యసించే పరిస్థితి ఉందని, కళాశాల పరిసరాలన్నీ పిచ్చిమొక్కలతో అపరిశుభ్రంగా ఉన్నాయని, తాగునీటి వసతి లేదని, కళాశాల గదులకు కిటికీలు, తలుపులు లేవని, కళాశాలలోకి పాములు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ బాలుర కళాశాల స్థానంలో కొత్త భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అచ్చంపేట, బల్మూరు మండల కేంద్రాల్లో ఉన్న శిథిలావస్థ కళాశాల భవనాల స్థానంలో నూతన భవనాలు నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## రైతులకు విజయ డెయిరీ కొనుగోలుదారులు డబ్బులు చెల్లించాలి



రాస్తారోకో చేస్తున్న రైతులు

ఉప్పునుంతల, ఆగస్టు 12: మండల కేంద్రంలోని పాడి రైతులకు విజయ డెయిరీ పాల కొనుగోలుదారులు గత రెండు నెలల నుంచి డబ్బులు చెల్లించడం లేదని పాడి రైతులు రాస్తారోకో నిర్వహించారు. మండల కేం ద్రంలోని పోచమ్మ చౌరస్తాలో 20లీటర్ల గేదెపాలు, ఆవుపాలు పారబోసి నిరసన తెలిపారు. నిత్యావసర సరుకులు లేక పాల బిల్లునే నమ్ముకుని కొన్ని కుటుంబాలు జీవనం గడుపుతున్నాయని వాపోతున్నారు. అచ్చంపేట డెయిరీ మేనేజర్ పాడి రైతులకు ఇవ్వాల్సిన బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## రాఖీ పండుగకు సెలకు ప్రకటించాలి



ఆందోళన చేస్తున్న పీయూ విద్యార్థి నాయకులు

పాలమూరు యూనివర్సిటీ, ఆగస్టు 12: రాఖీ పండుగకు సెలకు ప్రకటించాలని పీయూ విద్యార్థులు డిమాండ్ చేశారు. సోమవారం పాలమూరు యూనివర్సిటీ పరిపాలన భవనం ఆవరణంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీయూ పరిధిలో ఈనెల 19న జరిగే పీజీ పరీక్షల తేదీని మార్చాలని కోరారు. అదేవిధంగా ఈ నెల 21నుంచి యూజీసీ నెట్ పరీక్షలు ఉన్నందున నెట్ పరీక్షలను దృష్టిలో ఉంచుకోని పీయూ అధికారులు విద్యార్థులు నష్టపోకుండా పీజీ పరీక్షల తేదీలను మార్పుచేసి పొడిగించాలని కోరారు. కార్యక్రమంలో పీయూ విద్యార్థి నాయకుడు రూప్‌సింగ్, అనిల్, బాల్‌రాజ్, మధు, వంశీ, మల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు.







# ఉధృతంగా ప్రవహిస్తున్న తుంగభద్ర



పులికల్ సమీపంలో నాగల్‌దిన్నె వంతెన దగ్గర నిండుగా ప్రవహిస్తున్న తుంగభద్ర

అయిజ, ఆగస్టు 12 : కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్ గేటు కొట్టుకుపోవడంతో నదిలో నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. డ్యామ్ అన్ని గేట్లు తెరిచి నీటిని విడుదల చేస్తున్నారు. ఆదివారం ఆర్డీఎస్ ఆనకట్ట వద్దకు చేరుకున్న నీరు కర్ణాటక రాయలసీమ ప్రాంతాల మీదుగా సోమవారం ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో తెలంగాణాలోని కుటుకనూరు, పులికల్ మీదుగా ప్రవహిస్తోంది. దీంతో నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

### ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

రాజోలి: తుంగభద్ర నదీ తీరంలో ఉన్న రాజోలి మండల పరిధిలోని గ్రామాల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తహశీల్దార్ హరికృష్ణ అన్నారు. రాజోలి శివారులోని సుంకేసుల డ్యాంను సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్ గేటు కొట్టుకుపోయిందని తెలిపారు. ఈ విషయంపై సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మొద్దని తెలిపారు. ప్రస్తుతం సుంకేసుల డ్యాంకు ఎగువ నుంచి 80 వేల క్యూసెక్కుల వరద వస్తోందని, 18 గేట్ల ద్వారా 77 వేల క్యూసెక్కులు, కేసీ కెనాల్‌కు 2,400 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. వరద భారీగా పెరిగే అవకాశం లేదని జేఈ రాజు తెలిపినట్లు చెప్పారు.



ఆలయ ప్రాంగణంలో పార్కింగ్ స్థలంలో వాహనాలను తీయించేస్తున్న ఈవో పురేందర్ కుమార్

### తుంగభద్ర నదిలో దిగొద్దు

అలంపూరు : జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాల దర్శనం కోసం వచ్చే భక్తులు తుంగభద్ర నదిలో దిగొద్దని ఈవో పురేందర్ కుమార్ అన్నారు. జోగుళాంబ ఆలయం ముందున్న పుష్కర ఘాట్‌ను సోమవారం ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు. ఆలయం దగ్గరలోనే స్నానపు గదులు ఉన్నాయని, భక్తులు అక్కడే స్నానం చేయాలని సూచించారు. అలాగే పుష్కర్‌ఘాట్ దగ్గర భక్తుల కదలికలను గమనిస్తూ ఉండాలని ఆలయ సిబ్బందికి సూచించారు. అలాగే బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోకి వాహనాలకు అనుమతి లేదని తెలిపారు. నాలుగు రోజుల క్రితం కలెక్టర్ బీఎం సంతోష్ ఆలయాలను పరిశీలించారని చెప్పారు. ఆయన ఆదేశం మేరకు వీఐపీలకు బయట పార్కింగ్‌లో ఒక గ్యాలరీని కేటాయించనున్నామని చెప్పారు. భక్తుల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

# పాఠశాలల్లో పండ్ల మొక్కలు పెంచుకోవాలి

**- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**- జేకేఎంఆర్ ఫౌండేషన్ ద్వారా స్వచ్ఛ పాఠశాలలు**



గండీడ్ ఉన్నత పాఠశాలలో బాత్రూములు క్లీన్ చేసిన ఎంపీ కొండా

గండీడ్ , ఆగస్టు 12: పాఠశాలల్లో విద్యార్థుల కోసం పండ్ల మొక్కలు పెంచుకోవాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల, సల్కర్‌పేట్ పాఠశాలలో జేకేఎంఆర్ ఫౌండేషన్ ద్వారా ఎంపీ స్వయంగా బాత్రురూములను క్లీన్ చేశారు. అనంతరం పాఠశాలలో మొక్కలను నాటారు. ప్రతీ రోజు పాఠశాల్లో శానిటేషన్ చేస్తున్న గండీడ్ గ్రామానికి చెందిన కిష్టయ్యను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ నిధులే కాకుండా నా స్వంత డబ్బులతో పాఠశాలల్లో స్వచ్ఛ పాఠశాలల్లో భాగంగా విద్యార్థుల కోసం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు.

పీఏసీఎస్ కార్యాలయంను సందర్శించి రైతు రుణమాఫీలో అవకతవకలు ఉన్నాయి కదా అని తీయగా ఇకముందు రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూసుకుం టామని పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ తెలిపారు. పాఠశాలల్లో బాత్రురూములను వాడకంలోకి తీసుకోవాలని సూచించారు. అలాగే జంగంరెడ్డిపల్లి , సల్కర్‌పేట్, గండీడ్ పాఠశాలల ఉపాధ్యాయులు ఎంపీని సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు ప్రహ్లాదరావు , మిట్ట పరమేశ్వర్ రెడ్డి, వెంకటయ్య ప్రభునాయక్ , అధికారులు ఎంపీడీవో దేవన్న, ఏంపీవో నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర క్షేత్రంలో పల్లకీ సేవ

**- ఉత్సవ మూర్తుల ఊరేగింపు**



పల్లకీ సేవలో అమ్మవారి ఉత్సవ మూర్తులను ఊరేగిస్తున్న భక్తులు

అచ్చంపేటఅర్బన్, ఆగస్టు 12: ఉమామహేశ్వర క్షేత్రంలో సోమవారం రెండవ శ్రావణ మాసం కావడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి మహారాష్ట్ర, కర్ణాటక, హైదరాబాదు, రంగారెడ్డి, నల్లగొండ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి శ్రీశైలం వెళ్లే భక్తులు ఉమామహేశ్వరుడిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా పాపనాశిని గుండంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ఈశ్వరుడికి క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన గణపతి అయ్యప్పస్వాములకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ మూర్తులకు భక్తులు కుంకుమార్చన చేశారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు శివపార్వతుల ఉత్సవ మూర్తులను ఆలయం నుంచి పాపనాశిని గుండం వరకు పల్లకీ సేవలో భజనలు, కీర్తనలతో మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి ఉత్సవ మూర్తులకు పుణ్యస్నానాలు చేయించారు. పల్లకీలో ఆలయం వద్దకు తసుకువచ్చి అర్చకులు వీరయ్య, రవికుమార్, రాజశేఖర్, చంద్రశేఖర్, రామ్మూర్తి ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయ ఈవో శ్రీనివాసరావు ఆలయానికి వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లను పరిశీలించారు. ఉమామహేశ్వరంలో దాదాపు ఎనిమిది వందల మంది భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ సిబ్బంది రామకృష్ణ, లక్ష్మయ్య, కవికుమార్, శేఖర్, దామోదర్ తదితరులు ఉన్నారు.

## జోగుళాంబ సన్నిధిలో ప్రముఖులు

**- ఆలయాలను దర్శించుకున్న డైరెక్టర్ హరీశ్ శంకర్, యాంకర్ సుమ,**

**- స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు**



స్వామివారిని దర్శించుకోవడానికి వెళ్తున్న సినీ డైరెక్టర్ హరీశ్ శంకర్



శివుడికి పూజలు చేస్తున్న యాంకర్ సుమ

అలంపూరు, ఆగస్టు 12 : అలంపూరు పుణ్యక్షేత్రంలోని జోగుళాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను సినీ డైరెక్టర్ హరీశ్ శంకర్, యాంకర్ సుమ సోమవారం దర్శించుకున్నారు. అంతకు ముందు వారికి ఆలయ ఈవో పురేందర్ కుమార్, అర్చకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ఆలయంలో గణపతి పూజ, అభిషేకం చేశారు. అమ్మవారి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.

## పట్టుబడిన దొంగలు

**- చోరీల కేసులో దొంగలను పట్టుకున్న పోలీసులు**

కోస్గి, ఆగస్టు 12 : ద్విచక్రవాహన దొంగతో పాటు మునిసిపాలిటీ పరిధిలోని మల్‌రెడ్డిపల్లిలో ఇంటిలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. సోమవారం ఎస్ఐ వెంకటరమణ కథనం ప్రకారం.. 29-04-2024 రోజు కోట్ల కృష్ణయ్య ద్విచక్ర వాహనం కోస్గి ఆర్టీసీ బస్టాండ్‌లో పార్క్ చేసి మహబూబ్‌నగర్ వెళ్లి తిరిగి వచ్చేసరికి ద్విచక్రవాహనం అపహరణకు గురైంది. పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ మొదలుపెట్టారు. ఇందులో భాగంగా సోమవారం శివాజీ కూడలిలో వాహనాలు తనిఖీ కారణంగా అల్లాపూర్ గ్రామం కొడంగల్ మండలానికి చెందిన అంజప్ప నెంబర్ ప్లేట్ లేకుండా వాహనంపై రాగా పోలీసులు ఆపి విచారించారు. డాక్యుమెంట్లు చూపకుండా తప్పించుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు స్టేషన్‌కు తరలించి విచారించగా అసలు విషయం బయట పడింది. తాను వాహనాన్ని కోస్గి బస్టాండ్‌లో దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. ఆ ద్విచక్ర వాహనం కృష్ణయ్యదిగా పోలీసులు గురించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా గతం వారం కిందట మల్‌రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పెరుమలి ఆలివేలు తన ఇంటికి తాళం వేసి కూలీ పనికి వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు తాళం విరగగొట్టి ఇంటిలోని బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్ అపహరించుకొని వెళ్లగా ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అదే గ్రామానికి చెందిన కుర్వ శ్రీశైలం భర్త మాధవులు ఆమె దొంగతనం చేసినట్టుగా ఒప్పుకొని సోమవారం బంగారం, వెండి ఆభరణాలు, సెల్‌ఫోన్ పోలీసులకు అప్పగించగా పోలీసులు తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు.

## మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం ప్రతీ ఒక్కరి బాధ్యత

**- పీయూ రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి**



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

పాలమూరు యూనివర్సిటీ, ఆగస్టు 12: మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం ప్రతీ ఒక్కరి బాధ్యతని పీయూ రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం పాలమూరు యూనివర్సిటీలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒకటి, యూనిట్ పది, ఎంఈడీ విభాగాల ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నరని, మాదక ద్రవ్యాలు నాడీ వ్యవస్థ మీద పని చేస్తాయని, తద్వారా యువత నేరాలకు పాల్పడి, వారి భవిష్యత్తును చీకటిమయం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో యువత పాత్ర కీలకమన్నారు. అంతకు ముందు యూనివర్సిటీ పీజీ కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రకిరణ్ విద్యార్థులతో మాదక ద్రవ్య రహిత పాలమూరు పాలుపంచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పీయూ అధ్యాపకులు డాక్టర్ బషీర్ అహ్మద్, డాక్టర్ కిశోర్, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ శాంతిప్రియ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ అర్జున్ కుమార్, డాక్టర్ రవికుమార్, విభాగాధిపతులు, డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ జంగం విశ్వనాథ్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భర్త, అత్తమామలపై మహిళ ఫిర్యాదు

జడ్చర్ల, ఆగస్టు 12 : తన భర్తకు మరో పెళ్లి చేసేందుకు అత్తమామలతో పాటు భర్త తనను వేధింపులకు గురిచేయడంతో పాటు హత్యాయత్నానికి పాల్పడ్డారంటూ దండోత్కర్ అనూష అనే మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా కందుకూరుకు చెందిన అనూషను జడ్చర్ల మునిసిపాలిటీలోని హౌజింగ్‌బోర్డుకు చెందిన దండోత్కర్ నరేశ్‌తో 2016లో ఇరు కుటుంబాల సమక్షంలో వివాహం అయింది. ఈ నెల 9న ఇంటి గదిలో బంధించి అత్తమామలు దండోత్కర్ నాగోజీ, పద్మబాయిలు, భర్త నరేశ్‌లు బెల్ట్‌తో పాటు కడుపులో పిడిగుద్దులతో దాడి చేశారని, దీంతో రక్తస్రావం అయ్యిందని పేర్కొంది. జరిగిన సంఘటనపై సోమవారం అనూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడ్తున్నట్లు సీఐ వివరించారు.

## ఆర్టీసీ డ్రైవర్‌గా వంశీకృష్ణ



ఆర్టీసీ బస్సు నడుపుతున్న ఎమ్మెల్యే

అచ్చంపేట, ఆగస్టు 12 : మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు, ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ప్రయాణం మరింత సురక్షితంగా ఉండేందుకు ప్రభుత్వం నూతన బస్సులను అందజేసిందని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్టీసీ డిపో లో మేనేజర్ ప్రసాద్‌తో కలిసి బస్సును ప్రారంభించారు. నియోజకవర్గంలోని అన్ని రూట్లలో బస్సులను నడపాలని డిపో మేనేజర్‌కు సూచించారు.

## ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత, కేసు నమోదు

బిజినేపల్లి, ఆగస్టు 12 : ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు పట్టుకొని పోలీసు స్టేషన్‌కు తరలించి యజమాని, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి సోమవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని మీట్యాతండాకు చెందిన అంజనమ్మకు చెందిన ట్రాక్టర్‌లో సోమవారం తెల్లవారు జామున మూడు గంటల సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లుగా గుర్తించి డ్రైవర్ రమేష్‌తో పాటు ట్రాక్టర్‌ను పోలీసు స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మైనర్‌తో అసభ్యంగా ప్రవర్తించిన యువకుడిపై కేసు

**- దేహశుద్ధి చేసి షీటీంకు అప్పగించిన స్థానికులు**

బిజినేపల్లి, ఆగస్టు 12 : రోజూ పాఠశాలకు వెళ్లే 12 ఏళ్ల బాలికపై మూడు రోజులుగా ఆసభ్యంగా ప్రవర్తిస్తూ వేధిస్తున్న ఓ యువకుడిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని గుడ్లనర్వ గ్రామానికి చెందిన యువకుడు పాలెం గ్రామంలో ఓ మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు చేయిపట్టుకునేందుకు ప్రయత్నిస్తుండగా తప్పించుకున్న బాలిక పక్కనే ఉన్న దుకాణంలోకి వెళ్లి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. తల్లిదండ్రులు వచ్చేలోపు స్థానికులు ఆ యువకుడిని పట్టుకొని దేహశుద్ధి చేసి షీటీమ్‌కు అప్పగించారు. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రధాన రహదారిపై తాగుబోతు వీరంగం

**- రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు**

**- పోలీసులు వచ్చేలోపు అక్కడి నుంచి పరార్**

నాగర్‌కర్నూల్ క్రైం, ఆగస్టు 12 : తాగిన మైకంలో శ్రీపురం ప్రధాన రహదారిపై రోడ్డుకు బైక్ అడ్డంగా పెట్టి వీరంగం సృష్టించిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. తాగిన మైకంలో ద్విచక్ర వాహనదారుడు రోడ్డుకు అడ్డంగా బైకును పెట్టడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. తాగిన మైకంలో ఎవరూ అడ్డం వచ్చినా వారితో దురుసుగా వివరించడంతో స్థానికులు పోలీసులకు సమాచారమందించారు. ట్రాఫిక్ పోలీసులు అక్కడికి వచ్చే సరికి తాగుబోతు పరారయ్యాడు. ఈ సంఘటనపై ద్విచక్ర వాహనం నెంబరు ఆధారంగా వివరాలు సేకరించి చర్యలు తీసుకోనున్నట్లు ట్రాఫిక్ ఎస్ఐ పేర్కొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్లు, ఇతర సామగ్రి అందజేసిన పోలీసులు

కల్వకుర్తిటౌన్, ఆగస్టు 12 : పట్టణంలోని మొబైల్ దుకాణాదారులకు అమ్మేందుకు వివిధ రకాల ఫోన్లు, ఇతర సామగ్రితో కూడిన బ్యాగ్‌తో సోమవారం హైదరాబాద్ నుంచి కల్వకుర్తికి రాజస్థాన్‌కు చెందిన రమేష్ వచ్చాడు. కల్వకుర్తి పట్టణంలోని ఓ మొబైల్ దుకాణంలో ఆ బ్యాగ్ మర్చిపోయాడు. ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేయగా వారు వెంటనే స్పందించి అతను మర్చిపోయిన దుకాణంలోని సీసీ కేమరాలను పరిశీలించి ఆ సామగ్రిని దొంగిలించిన వ్యక్తిని గంట వ్యవధిలో పట్టుకున్నట్లు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. బాధితుడికి వాటిని అందిజేసినట్లు ఎస్ఐ తెలిపారు. కానిస్టేబుల్ నజీర్ సీసీ ఫుటేజీలో దొంగను గుర్తించినందుకు ఎస్ఐ అభినందించారు.

**అచ్చంపేటలో..**

● బల్మూరు: మండల పరిధిలోని పోలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ ఆదివారం అచ్చంపేట పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో తన ఫోన్ పోగొట్టుకున్నారు. బాధితుడు ఫిర్యాదుతో కేసు నమోదు చేయడంతో సీఐ రవీందర్ ఆదేశాలతో పోగొట్టుకున్న ఫోన్‌ను రికవరీ చేసి బాధుతునికి సోమవారం అందజేశారు. చరవాణి పట్టుకున్న పోలీస్ కానిస్టేబుల్ మల్లేష్ ను అభినందిచారు.

## తాగిన మైకంలో ఆంగ్ల ఉపాధ్యాయుడిని చంపిన నిందితుడి అరెస్ట్

అమీర్‌పేట, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): తాగి గొడవ చేయడం మానుకోవాలని నివారించబోయినందుకు ఆంగ్లం బోధించే ఉపాధ్యాయుడిని అతి దారుణంగా హతమార్చిన సంఘటనలో ఎట్టకేలకు నిందితుడిని వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్, ఎస్ఆర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి సోమవారం రిమాండ్‌కు తరలించారు. ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డితో కలిసి ఏసీపీ వెంకటరమణ వివరాలను వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా తంగెళ్లమూడి యాదవనగర్‌కు చెందిన నిందితుడు కె. గణేష్ అలియాస్ గని(27)క్షౌరవృత్తి చేస్తూ అమీర్‌పేట ఈస్ట్ శ్రీనివాస్‌నగర్‌లోని హనుమా యోగా లక్ష్మి అన్నపూర్ణ కాశీ విశ్వేశరస్వామి బాయ్స్ హాస్టల్‌లో ఉంటున్నాడు. ఇదే హాస్టల్‌లో ఉంటున్న జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌కు చెందిన నీలి వెంకటరమణ(38) రవీంద్రభారతి హైస్కూల్లో ఆంగ్ల ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. గత నెల 27 రాత్రి తాగిన మైకంలో హాస్టల్‌కు చేరుకున్న నిందితుడు గణేష్ తలుపులను బలంగా తన్నాడు. ఈ శబ్దానికి మేల్కొన్న వెంకటరమణ రాత్రివేళ ఈ గొడవేంటని ప్రశ్నించాడు. దీంతో ఇరువురి మధ్య మాటమాట పెరిగింది. గొడవ జరుగుతున్నప్పుడు హాస్టల్ గదిలోనే ఉన్న అజయ్, కేశవసింగ్‌లు పోలీసులకు సమాచారం ఇచ్చేందుకు కిందకు దిగారు. అప్పటికే పీకల దాక తాగి ఉన్న గణేష్ విచక్షణ కోల్పోయి తన బ్యాగ్‌లో ఉన్న గడ్డం గీసే కత్తితో కోసి హతమార్చి అక్కడ నుంచి పరారయ్యాడు. రూమ్‌మేట్స్ వచ్చి చూడగా వెంకటరమణ రక్తం మడుగులో విగత జీవిగా కనిపించాడు. వెంటనే విషయాన్ని హాస్టల్ నిర్వాహకునితో కలిసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసారు. గత 16 రోజులుగా తప్పించుకు తిరుగుతున్న గణేష్‌ను సోమవారం వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్, ఎస్ఆర్‌నగర్ పోలీసులు సంయుక్తంగా వలపన్ని బాలానగర్ వైజంక్షన్ వద్ద పట్టుకుని రిమాండ్‌కు తరలించారు.

## క్రీడా ప్రాంగణాల పరిశీలన

» ఆంధ్రజ్యోతి కథనానికి అధికారుల స్పందన




పిచ్చిమొక్కల తొలగింపు పనులను పరిశీలిస్తున్న అధికారులు

ఉండవల్లి, ఆగస్టు 12 : 'నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో తిరుపతన్న, పంచాయతీ కార్యదర్శి రజియా సుల్తానా బేగంతో కలసి బొంకూర్‌లోని క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ప్రాంగణంలో ఉన్న చెత్తాచెదారం, ముళ్లకంపలు, ప్లాస్టిక్ వ్యర్థాలను పంచాయతీ కార్మికులతో తొలగింపజేశారు. అలాగే మండలంలోని అన్ని క్రీడా ప్రాంగణాలను పరిశీలించి, పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

## డ్రగ్స్ నియంత్రణలో భాగస్వాములు కావాలి

» గద్వాల పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ చవ్వా వెంకట్ రెడ్డి



ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

గద్వాల టౌన్, ఆగస్టు 12 : మాదకద్రవ్యాలను నియంత్రించేందుకు విద్యావంతులైన యువతీ యువకులు సిద్ధం కావాలని గద్వాల పీజీ కేంద్రం ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణ సమీపంలోని పీజీ కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన 'నషాముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుడు డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, డాక్టర్ గోపీనాథ్ రాథోడ్, మహ్మద్‌రఫీ, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ బాషా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీపీవో నరసింహ, అధ్యాపకులు డాక్టర్ కే.చంద్రమోహన్, సురేందర్ రెడ్డి, సత్యన్న, భాస్కర్, వెంకటేశ్, వినోద, ఏవో మగ్బుల్ అహ్మద్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

### డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉండాలి

మల్దకల్ : డ్రగ్స్ నిర్మూలనకు అందరూ కట్టుబడి ఉండాలని మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయుడు నర్సింహులు అన్నారు. డ్రగ్స్‌ను వినియోగించబోమని, నిర్మూలనకు కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామాంజనేయులు గౌడ్, భాగ్యలక్ష్మి, అధ్యాపకులు గోవర్ధన్, దేవసేనా రెడ్డి, తిమ్మోతి, ఇష్తకర్, రవి, ప్రకాష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఎర్రసత్యానికి ఘన నివాళి



ఎర్రసత్యం చిత్రం పటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

గద్వాల టౌన్/ అయిజ ఆగస్టు 12 : జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, దివంగత ఎర్రసత్యంకు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం నాయకులు ఘన నివాళి అర్పించారు. ఎర్రసత్యం వర్ధంతి సందర్భంగా సోమవారం గద్వాల, అయిజ పట్టణాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరసింహులు, తోట జనార్దన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అయిజలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షెక్షావలిఆచారి, పట్టణ అధ్యక్షుడు, అడ్వకేట్ మధుకుమార్, దరన్న, కృష్ణ, రామలింగ, చంద్ర, నల్లన్న, చిన్నికృష్ణ పాల్గొన్నారు.

## బాలలు సురక్షిత వాతావరణంలో పెరగాలి

» జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సెలర్ సురేశ్



సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సెలర్ సురేశ్

కేటీదొడ్డి, ఆగస్టు 12 : బాల్యం పిల్లల హక్కు అని, వారు స్వేచ్ఛ, సురక్షిత వాతావరణంలో పెరగాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ సురేష్ అన్నారు. మండలంలోని పాతపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాలికలతో సోదరభావంతో మెలగాలని విద్యార్థులకు సూచించారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ అరుణ, భరోసా ఉద్యోగి శివాని, సామాజిక కార్యకర్త పద్మ, ఉమెన్ హబ్ సభ్యురాలు చిట్టెమ్మ, చైల్డ్‌లైన్ సభ్యుడు జయన్న, సఖి కేంద్రం నిర్వాహకురాలు శోభ, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరగౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### బాలల సంరక్షణ అందరి బాధ్యత

రాజోలి : బాలల సంరక్షణ అందరి బాధ్యత అని పెద్ద తాండ్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు అన్నారు. పాఠశాలలో సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, మహేశ్వరమ్మ, శాంతి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవ సమాజ మార్గదర్శకులు ఉపాధ్యాయులు



సన్మానం పొందిన ఉపాధ్యాయులు

మల్దకల్, ఆగస్టు 12 : నవ సమాజ మార్గదర్శకులు ఉపాధ్యాయులని, మండల విద్యాధికారి సురేశ్ అన్నారు. మల్దకల్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులకు సోమవారం నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. బదిలీ అయిన బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సురేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

మల్దకల్ : ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎంపీడీవో ఆంజనేయరెడ్డి అన్నారు. ఎంపీవో ప్రవీణ్‌కుమార్ బదిలీ అయిన సందర్భంగా సోమవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీవోతో పాటు, ఆఫీస్ సబార్డినేట్ వెంకటేశ్‌లను సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఘనంగా సన్మానించారు. సమావేశంలో ఎంపీవో చెన్నయ్య పాల్గొన్నారు.

# వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

» కలెక్టర్ బీఎం సంతోష్ » స్వాతంత్ర్య దినోత్సవంపై అధికారులతో సమీక్ష




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బీఎం సంతోష్

గద్వాల న్యూటౌన్, ఆగస్టు 12 : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అన్ని శాఖల అధికారులతో సోమవారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ పరేడ్ మైదానంలో వేడుకలు నిర్వహించనున్నందున, అందుకు అనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లు పక్కగా చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచాలని చెప్పారు. లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదికను రూపొందించాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, వ్యవసాయ, స్త్రీ, శిశు సంక్షేమం తదితర శాఖల పని తీరును చాటేలా స్టాళ్ల ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్‌ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపించాలని చెప్పారు. జాతీయ భావన పెంపొందించేలా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తమ ఉద్యోగుల ఎంపిక కోసం శాఖల వారీగా ప్రతిపాదనలను పంపించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, ఆర్డీవో రాంచందర్, ఆడిషనల్ ఎస్పీ గుణశేఖర్, ఏవో వీరభద్రప్ప పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశపు హాలులో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి 35 ఫిర్యాదు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిశీలించాలని ఆదేశించారు. తమ పరిధిలో ఉంటే సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, లేదంటే ఫిర్యాదుదారులకు తగిన సూచనలు ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, ఆర్డీవో రాంచందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

» ఎస్పీ శ్రీనివాసరావు » పట్టణ పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ



గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ

గద్వాల క్రైం, ఆగస్టు 12 : పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో వచ్చే డయల్-100 కాల్స్‌కు వెంటనే స్పందించాలని ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను, కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. స్టేషన్‌లో ఎంతమంది సిబ్బంది ఉన్నారు, ఏఏ విధులు నిర్వహిస్తున్నారని ఆరా తీశారు. ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రోకార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, ఎన్ని బీట్స్ నడుస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. క్రమంతప్పకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరుగకుండా చూసుకోవాలని ఆదేశించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట డీఎస్పీ సత్యనారాయణ, సీఐ భీమ్‌కుమర్, ఎస్ఐ శ్రీనివాస్ ఉన్నారు.

### బాధితులకు సత్వర న్యాయం అందించాలి

బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. గద్వాల పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 13 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో ఎస్పీ మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడారు. వచ్చిన ఫిర్యాదుల్లో భూ వివాదాలకు సంబంధించినవి నాలుగు, ఇతర సమస్యలపై తొమ్మిది ఉన్నాయని తెలిపారు. పోలీసుశాఖ పరిధిలోని ఫిర్యాదుల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

» అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు » లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

వడ్డేపల్లి/ అయిజ/ మానవపాడు, ఆగస్టు 12 : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. వడ్డేపల్లి మండలం కొంకల గ్రామానికి చెందిన చాకలి సవారికి ఆపరేషన్ కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఐదు లక్షల రూపాయలు మంజూరయ్యాయి. సోమవారం ఆయన దీనికి సంబంధించిన ఎల్‌వోసీ, చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఎమ్మెల్యే వెంట రంగారెడ్డి, పుల్లూరు రఘురెడ్డి, అనిల్, వాసుగౌడ్ ఉన్నారు.

- మానవపాడు మండల కేంద్రానికి చెందిన మెడికల్ షాప్ కాంతరెడ్డి భార్య ఉమామహేశ్వరికి మోకాళ్ల ఆపరేషన్ కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రెండు లక్షల రూపాయలు మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన ఎల్‌వోసీ చెక్కులను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయుడుగౌడ్, శేషిరెడ్డి, అశోక్‌రెడ్డి, రవి, మదన్ తదితరులు ఉన్నారు.
- అయిజ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సోమవారం నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే విజయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఏ సమస్య వచ్చినా, తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ దేవన్న, వైస్‌ఛైర్మన్ మాల నర్సింహులు, కౌన్సిలర్లు రాణి, వెంకటేష్, దేవరాజు. ఆర్ఐ మద్దిలేటి పాల్గొన్నారు.

# విద్యతోనే అన్ని రంగాల అభివృద్ధి

» గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల టౌన్, ఆగస్టు 12 : విద్యతోనే అన్ని రంగాల అభివృద్ధి సాధ్యమని, విద్యావ్యాప్తికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను సోమవారం ఆయన పరిశీలించారు. ముందుగా విద్యార్థులతో కలిసి ప్రార్థన చేశారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని, అందుకు తగినట్లుగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. అంతకుముందు మాట్లాడిన ప్రధానోపాధ్యాయుడు జహీరుద్దీన్, పాఠశాల సమస్యలు, స్థితిగతుల గురించి ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో కేటీదొడ్డి జడ్పీటీసీ మాజీ సభ్యుడు రాజశేఖర్, మైలగడ్డ శేఖర్ పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ

కేటీదొడ్డి : మండల కేంద్రానికి చెందిన నాగప్ప అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సోమవారం వారి ఇంటికి వెళ్లి నాగప్ప పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జడ్పీటీసీ మాజీ సభ్యుడు రాజ శేఖర్, ఉరుకుందు, హనుమంతు, శ్రీనివాస్‌రెడ్డి, వీరేష్, చంద్రశేఖర్ ఉన్నారు.

## కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

» మత్స్యకారుల సంఘం నాయకుల వినతి

గద్వాల న్యూటౌన్, ఆగస్టు 12 : బింగిదొడ్డి చెరువు నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని మత్స్యకారుల సంఘం నాయకుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి కోరారు. శ్రీలక్ష్మీదేవి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు సోమవారం కలెక్టరేట్ ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్‌మాల రహదారి నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు బింగిదొడ్డి చెరువు నుంచి అనుమతి లేకుండా ఒండ్రుమట్టిని తొలగించి, 50 అడుగుల లోతు నుంచి మొర్రం తవ్వి తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఇరిగేషన్, మైనింగ్ అధికారులను సంప్రదిస్తే తమ నుంచి ఎలాంటి అనుమతులూ పొందలేదన్నారని చెప్పారు. అయిజ పట్టణానికి చెందిన మత్స్యకారులు 1984 నుంచి ఏటా చెరువులో చేప పిల్లలను పెంచి కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. చెరువులో 50 అడుగుల లోతు నుంచి మట్టి తీస్తుండటంతో చేపలను వదిలే అవకాశం లేకుండా పోయిందన్నారు. దీంతో దాదాపు ఐదు వందల మత్స్యకార్మిక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వడ్డేపల్లి మండలం తనగల గట్టు నుంచి కూడా అనుమతికి మించి వేల మెట్రిక్ టన్నుల మట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు స్పందించి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీఎస్ ఆయకట్టుదారుల సంఘం మాజీ అధ్యక్షుడు తనగల సీతారామిరెడ్డి, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు దరెన్న, ఉపాధ్యక్షుడు అశోక్, కార్యదర్శి కృష్ణ, నాయకులు చిన్నకృష్ణ, యుగంధర్, భీమేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటిపై జాతీయ జెండా

» బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



ర్యాలీలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, విద్యార్థులు

అలంపూర్ చౌరస్తా, ఆగస్టు 12 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా అభియాన్' కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి కోరారు. ఉండవల్లి మండల పరిధిలోని అలంపూర్ చౌరస్తాలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖరశర్మ ఆధ్వర్యంలో సోమవారం విశ్వశాంతి విద్యాసంస్థల విద్యార్థులతో కలసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు పాఠశాల నుంచి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాజగోపాల్, ఉండవల్లి మండల అధ్యక్షుడు పిడుగు వెంకటేశ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు కంచుపాడు వెంకటేష్ గౌడు, ప్రధాన కార్యదర్శి విశ్వేశ్వర్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రాగటూర్ నాగేశ్వర్‌రెడ్డి, గురునాథ్‌రెడ్డి, నాయకులు విజయ్, లక్ష్మణ్‌గౌడు, బోయ వెంకటేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా క్రీడా పోటీలు

మానవపాడు, ఆగస్టు 12 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి క్రీడాపోటీలు ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగాయి. ఈ సందర్భంగా ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల విద్యార్థులకు అండర్ 14, అండర్ 16 విభాగాల్లో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీల్లో రాణించిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తామని ఫిజికల్ డైరెక్టర్ సింధురాణి తెలిపారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలి

గద్వాల న్యూటౌన్, ఆగస్టు 19 : రైతుల సమస్యను పరిష్కరించాలని ఆర్డీఎస్ ఆయకట్టుదారుల సంఘం మాజీ అధ్యక్షుడు తనగల సీతారామిరెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన కలెక్టర్ బీఎం సంతోష్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

## ఆదిశిలా క్షేత్రంలో ప్రత్యేక పూజలు

మల్దకల్, ఆగస్టు 12 : ఆదిశిలా క్షేత్రంలోని స్వయంభువు శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో క్వాలిటీ కంట్రోల్ డిప్యూటీ ఈఈ రఘుపతి, పంచాయతీ రాజ్ ఈఈ రాజేష్ సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఛైర్మన్ ప్రహ్లాదరావు, అర్చకుడు మధుసూదనాచారి వారికి శేషవస్త్రం, జ్ఞాపికలను అందించి సత్కరించారు.

## 'కౌన్సెలింగ్ నిర్వహించాలి'

గద్వాల న్యూటౌన్, ఆగస్టు 12 : ఆయుష్ కాంట్రాక్ట్ వైద్య సిబ్బంది నియామకానికి కౌన్సెలింగ్ నిర్వహించాలని నేషనల్ మెడికల్ అసోసియేషన్ సభ్యుడు డాక్టర్ రవికుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం సోమవారం ఆయన కలెక్టర్ బీఎం సంతోష్‌కు వినతిపత్రం ఇచ్చారు. అప్పటి నోటిఫికేషన్ ప్రకారమే ఉద్యోగాలను భర్తీ చేయాలని, ఆయుష్ డైరెక్టర్ సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించాలని కోరారు.

## సినీ నిర్మాత శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి సతీమణి అస్థికల నిమజ్జనం

ఎర్రవల్లి, ఆగస్టు 12 : సినీ నిర్మాత శ్యామ్ ప్రసాద్ రెడ్డి సోమవారం బీచుపల్లి క్షేత్రానికి వచ్చారు. ఆయన సతీమణి, మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి కుమార్తె వరలక్ష్మి గత వారం మరణించారు. ఆమె అస్థికలను పురోహితుడు అనిల్ శర్మ వేద మంత్రోచ్ఛారణ మధ్య బీచుపల్లి పుష్కరఘాట్ వద్ద కృష్ణా నదిలో నిమజ్జనం చేశారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా మధు ఎంపిక

అలంపూరు, ఆగస్టు 12 : అలంపూరు జూనియర్ సివిల్ కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా న్యాయవాది మధు ఎంపికైనట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు షంషాద్ ఇస్మాయిల్ తెలిపారు. ఉండవల్లి మండల పరిధిలోని బొంకూరు గ్రామానికి చెందిన మధు అలంపూరు జూనియర్ సివిల్ కోర్టులో పని చేస్తున్నారు. సోమవారం కలెక్టర్ బీఎం సంతోష్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు.

## టీఎన్‌జీవోస్ వైస్ ప్రెసిడెంట్‌గా పురేందర్ కుమార్

అలంపూరు ఆగస్టు 12 : టీఎన్‌జీవోస్ వైస్ ప్రెసిడెంట్‌గా అలంపూరు ఆలయాల కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్‌ను ఎన్నుకున్నట్లు సంఘ జిల్లా అధ్యక్షుడు నాగార్జున గౌడ్ తెలిపారు. అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని సోమవారం అలంపూరు ఆలయ ప్రాంగణంలో ఆయనకు అందించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి.ఆనంద్, రాష్ట్ర కార్యదర్శి భీమన్న, విష్ణు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాను సిద్ధం చేయాలి

» ఎంపీడీవో ఖాజా మొయినొద్దీన్

రాజోలి, ఆగష్టు 12 : గ్రామాల్లో వార్డుల వారీగా ఓటరు జాబితాను సిద్ధం చేయాలని రాజోలి ఎంపీడీవో ఖాజా మొయినొద్దీన్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. మరణించిన వారు, పెళ్లి అయిన వీరి పేర్లను ఓటరు జాబితాలో నుంచి తొలగించాలని చెప్పారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి

వడ్డేపల్లి, ఆగస్టు 12 : సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించే తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఉద్యోగులు, సిబ్బంది కోరారు. విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగినికి వడ్డేపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీలో సోమవారం భోజన విరామ సమయంలో నివాళి అర్పించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి పద్మ, పీజీసీఆర్‌టీలు, సీఆర్‌టీలు, సీఆర్‌పీలు, నాగేష్, పరమేష్, శాంతయ్య పాల్గొన్నారు.

## నీరు నిల్వకుండా చూసుకోవాలి

» సక్రియా నాయక్, ఏడీఏ

ఉండవల్లి, ఆగస్టు 12 : మూడు రోజుల నుంచి వర్షాలు కురుస్తుండడంతో పొలాల్లో నీరు నిల్వ ఉంటాయని, ఆ నీటిని ప్రత్యేక చానళ్ల ద్వారా బయటకు పారేలా చర్యలు తీసుకోవాలని ఏడీఏ సక్రియానాయక్ రైతులకు సూచించారు. మండల పరిధిలోని బైరాపురం, బస్వాపురం గ్రామాల్లో సోమవారం ఏఈవో హసీనా బేగంతో కలసి పర్యటించారు. గ్రామాల పరిధిలోని పత్తి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. వారి వెంట రైతులు మహేష్, రాజు ఉన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

» ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణ

గద్వాల టౌన్, ఆగస్టు 12 : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంత పోరాటం సాగిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణ అన్నారు. ఫెడరేషన్ ఆవిర్భావ దినం సందర్భంగా సోమవారం పట్టణంలోని ప్రభుత్వ బీసీ, ఎస్సీ బాలుర వసతి గృహాల్లో జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, అంజి, కృష్ణ పాల్గొన్నారు.

## బాధితులకు అండగా నిలవాలి

గద్వాల టౌన్, ఆగస్టు 12 : కేరళలో కొండచరియలు విరిగిపడి సర్వం కోల్పోయిన బాధితులకు సమాజం అండగా నిలవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కిరణ్ అన్నారు. బాధితులకు సహకారం అందించేందుకు తమ వంతు బాధ్యతగా పట్టణంలోని ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి సోమవారం వారు విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్, దామోదర్, వినోద్‌కుమార్, శివకుమార్, రూపేష్, సలీం పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామికి మునిసిపల్ చైర్మన్ ప్రత్యేక పూజలు

గద్వాల టౌన్, ఆగస్టు 12 : శ్రావణ మాసం రెండవ సోమవారం సందర్భంగా పట్టణంలోని మూడవ వార్డులో ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మునిసిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో గద్వాల ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని స్వామిని పూజించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనుముదిరాజ్, నాయకులు నాగులూయాదవ్, కోటేష్, రంజిత్‌కుమార్, రాము, నరసింహులు, కృష్ణ పాల్గొన్నారు.